# ఫోక్సో నిందితుడిని దాచి ఉంచిన నేరం ముమ్మాటికీ రేవంత్ రెడ్డి దే

## అమ్మాయి కుటుంబంపై హనీ ట్రాప్ కేసు పెట్టించింది ఎవరో చెప్పాలి

## మీడియా కార్యాలయాలకు ఫోన్ చేసి వార్తలు రాకుండా ఆపింది నిజం కాదా ?

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు





హైదరాబాద్, బతుకమ్మ :నిన్న ముఖ్యమంత్రి చేసిన అడ్డగోలు వ్యాఖ్యల పైన కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక ఆడబిడ్డకు అన్యాయం జరిగిందని బయటకు వస్తే ఆ కుటుంబాన్ని బెదిరించి కౌంటర్ కేస్ పెట్టించి, నిందితుడిని తొమ్మిది రోజులు కాపాడింది ముమ్మాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే అన్నారు. మైనర్ బాలిక తనకు అన్యాయం జరిగిందని తల్లిదండ్రులతో పోలీస్ స్టేషన్‌కు వెళ్తే అర్ధరాత్రి వరకు నిలబెట్టి, తీవ్ర ఆవేదనకి గురిచేసింది రాష్ట్ర ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. బండి సంజయ్, రేవంత్ రెడ్డి కలిసి తొమ్మిది రోజుల పాటు నిందితుణ్ణి కాపాడారని కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాష్ట్ర హైకోర్టు బెయిల్ ఇవ్వనని తెగేసి చెప్పడం, తెలంగాణలోని ప్రతి ఒక్క ఆడబిడ్డ ప్రభుత్వం పైన దుమ్మెత్తి పోయడంతోనే సిగ్గు తెచ్చుకొని, చివరికి దిక్కులేని పరిస్థితుల్లో నిందితుణ్ణి అరెస్ట్ చేశారని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర హోంశాఖకు బాధ్యుడిగా ఉన్న ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి పర్యటన వల్ల పోలీసులంతా బిజీ ఉన్నారని అడ్డగోలు సాకులు చెప్పినందుకు సిగ్గుపడాలన్నారు. 'ప్రధానమంత్రి వస్తే మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి చంచల్‌గూడలో గడిపిన సన్నిహితులు బయట అడ్డగోలుగా నేరాలు చేయవచ్చా ? అలాంటి కారణాలు చెప్పడానికి ప్రభుత్వానికి సిగ్గున్నదా ? అని కేటీఆర్ ప్రశ్నించారు. అత్యంత సున్నితమైన బాలిక విషయంలో పార్టీ తరపున మౌనంగా ఉన్నామని, ఏనాడూ రాజకీయం చేయలేదని కేటీఆర్ తెలిపారు. కానీ ఈ రోజు ముఖ్యమంత్రి మా పైన విమర్శలు చేసిన తర్వాతనే తప్పని పరిస్థితుల్లో ఈ అంశం పైన మాట్లాడాల్సి వస్తున్నదని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి ఒక పోక్సో కేస్ నిందితుడిని తొమ్మిది రోజులు దాచి పెట్టిన సందర్భం దేశంలో ఎక్కడైనా ఉన్నదా అన్న విషయం పైన స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్‌కి, రేవంత్ రెడ్డికి ఉన్న అనుబంధం వల్లనే ఇద్దరు కలిసి నిందితుణ్ణి తొమ్మిది రోజులు దాచి ఉంచారని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి సన్నిహితుడి ఆసుపత్రిలో తొమ్మిది రోజుల పాటు దాసపెట్టినారన్న వార్తలు వస్తున్నాయని, దీనిపైన ప్రభుత్వం విచారణ చేయాలన్నారు. ఆడబిడ్డకు అన్యాయం జరిగిందని బయటకు వస్తే ఆ అమ్మాయి కుటుంబం పైననే 'హనీ ట్రాప్' అంటూ కౌంటర్ కేస్ పెట్టి కుట్ర చేయించిన వెధవ ఎవరో చెప్పాలని బండి సంజయ్‌కి, ముఖ్యమంత్రికి కేటీఆర్ సవాలు విసిరారు. బండి సంజయ్ కొడుకు తనకు సంబంధం లేదని కోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చుకున్నాడని, అంతటి దుర్మార్గమైన పరిస్థితి ఏ తండ్రికి రావద్దని కేటీఆర్ అన్నారు. ఒకవైపు తన కొడుకుకు తనకు సంబంధం లేదని చెప్తున్న బండి సంజయ్, తిరిగి మళ్ళీ తానే పోలీసులకు అప్పజెప్పానని అనడం ఏంటిదో సమాధానం చెప్పాలన్నారు. దేశంలో ఎక్కడైనా పోక్సో కేస్ నిందితులు తొమ్మిది రోజులు తప్పించుకోలేరని, కేవలం కేంద్రమంత్రి కొడుకు కావడం, ముఖ్యమంత్రి అండదండలు ఉండడం వల్లనే తప్పించుకున్నారని కేటీఆర్ అన్నారు. ఇది చూసిన తర్వాత రాష్ట్రంలో ఏ ఆడబిడ్డ కూడా బలవంతుల పైన ఫిర్యాదు చేయడానికి వెనకాడే పరిస్థితి నెలకొందన్నారు. ఈ మొత్తం కేసులో, ఈ అంశంలో పార్టీ జనరల్ సెక్రటరీ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అద్భుతంగా ప్రభుత్వాన్ని, మీడియాను అలర్ట్ చేస్తూ ముందుకు పోయేలా చేశారని అభినందించారు. అలాంటి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గురించి అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి మాటల్ని కేటీఆర్ ఖండించారు. రేవంత్ రెడ్డి లాంటి దొంగ, దొంగలను ఎలా పట్టుకోవాలో పోలీసులకు చెప్పినట్లు వచ్చిన వార్తల పైన కూడా కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఒక దొంగనే తమకు దొంగల్ని ఎలా పట్టుకోవాలో చెప్తున్నారని పోలీసులు అనుకుంటారన్నారు. ఈ మొత్తం పోక్సో కేసు విషయంలో హనీ ట్రాప్ అంటూ అడ్డగోలు వార్తలు రాసిన మీడియా, రాయించిన వ్యక్తులు ఎవరో సమాధానం చెప్పాలని కేటీఆర్ అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్‌లు మీడియా కార్యాలయాలకు ఫోన్ చేసి కాళ్లా వేళ్లా పట్టుకొని వార్తలు రాకుండా ఆపింది వాస్తవం కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ ఆడబిడ్డలకు అన్యాయం జరిగినా కొట్లాడింది తామే అని, అది లగచర్ల నుంచి మొదలుకొని అనేక అంశాల్లో మా పార్టీ తరపున కొట్లాడుతున్నామని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌తో తనకు ఎలాంటి పంచాయితీ లేదు అని, బండి సంజయ్ తన తండ్రి గురించి అడ్డగోలుగా మాట్లాడినా ఏ రోజు నేను స్పందించలేదని కేటీఆర్ తెలిపారు. ఈ రోజు కూడా బ...

## నిమ్స్ వైద్య బృందానికి అభినందనలు తెలిపిన సీఎం

### కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సల్లో అరుదైన మైలు రాయి అందుకున్న నిమ్స్



హైదరాబాద్, బతుకమ్మ :కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో అరుదైన మైలురాయిని అందుకున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) యూరాలజీ విభాగం 2 వేల కిడ్నీ మార్పిడులు పూర్తి చేసి దేశంలోనే అరుదైన రికార్డు నమోదు చేసింది. కిడ్నీ మార్పిడులలో దక్షిణ భారత దేశంలో నిమ్స్ మొదటి స్థానంలో నిలిచింది. దేశంలో కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్లలో గుజరాత్‌లోని ఐకేడీఆర్సీ మొదటి స్థానంలో, లూధియానా క్రిస్టియన్ మెడికల్ కాలేజీ రెండో స్థానంలో ఉండగా, నిమ్స్ మూడో స్థానంలో ఉంది. ఈ అరుదైన మైలురాయిని సాధించి కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందించిన నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. ఈ 2 వేల మందిలో 1,900 మంది అంటే 95 శాతం మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవడం విశేషం. 2023 జనవరి నుంచి గడిచిన మూడు సంవత్సరాల నాలుగు నెలల్లోనే 500 కిడ్నీ మార్పిడులు చేసి రికార్డు సృష్టించింది.

## ఏసీబీకి చిక్కిన విద్యుత్ శాఖ ఎడిఇ...

### బిల్లుల క్లియరెన్స్ కోసంలంచం తీసుకుంటుండగా పట్టివేత



వెబ్ డెస్క్, బతుకమ్మ: విద్యుత్ శాఖలో కాంట్రాక్టర్ చేసిన పనుల తాలూకు బిల్లుల క్లియరెన్స్ కోసం రూ. 25 వేలులంచం తీసుకుంటుండగా విద్యుత్ శాఖ ఎడిఇ( ఆపరేషన్) ను ఏసీబీ అధికారులు రెడ్హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ విద్యుత్ శాఖ డివిజన్ లో ముద్దం రమణ రెడ్డి అసిస్టెంట్డివిజనల్ ఇంజనీర్ గా పని చేస్తున్నాడు. తన పరిధిలో పనిచేసిన కాంట్రాక్టర్ రూ. 3,12,882 బిల్లుల తాలూకు క్లియరెన్స్ కోసం రూ. 25 వేలు లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు ఎసిబినిఆశ్రయించగా శుక్రవారం రమణ రెడ్డి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండేడ్ గా పట్టుబడ్డారు.ఎడిఇ రమణ రెడ్డిని అరెస్టు చేసి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు.

## మదన్ ఇప్పర్గా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

### కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు





జుక్కల్, బతుకమ్మ :జుక్కల్ నియోజకవర్గంలోని డోంగ్లి మండల పరిధిలోని మదన్ ఇప్పర్గా గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. మొదటగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఫార్మేషన్ రోడ్డును ప్రారంభించారు. అలాగే మహిళా సంఘాల అభివృద్ధికి దోహదపడే విధంగా నూతనంగా నిర్మించనున్న ఎస్ హెచ్ జీ భవనానికి భూమిపూజ నిర్వహించారు. ఇక గ్రామాభివృద్ధికి ప్రతీకగా నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.



## అంతర్ జిల్లాట్రాన్స్ పార్మర్ దొంగల అరెస్టు. . .

### 80కిలోల రాగి తీగలు స్వాధీనం







నిజామాబాద్ క్రైం, బతుకమ్మ: నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్దిపేటజిల్లాలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లనుధ్వంసం చేసి రాగి తీగలను చోరి చేసిన అంతర్ జిల్లా ట్రాన్స్ ఫార్మర్ దొంగలనుఅరెస్టు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. ఐదుగురు కాపర్తీగల దొంగలను, వాటిని కొనుగోలు చేసిన ఇద్దరు స్క్రాప్ వ్యాపారులని అరెస్టు చేయగా,మరో ఇద్దరు పరారీలో ఉన్నారని శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసినవిలేఖరుల సమావేశంలో సీపీ వెల్లడించారు.. సీపీ కథనం ప్రకారం గురువారం ( ఈనెల 21 న) సాయంత్రం5 గంటల సమయం లో రెంజల్ ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సాటాపూర్ బై పాస్ వద్ద వాహనాల తనిఖీచేయుచుండగా 5 గురు వ్యక్తులు మూడు మోటార్ సైకిల్ లపై అనుమానస్పదంగా వస్తు పోలీస్వారిని చూసి పారిపోవుట ప్రయత్నించారు. వాళ్లను పట్టుకొని తనిఖీ చేయగా వల్ల వద్దఒక గన్ని బ్యాగ్ లో ట్రాన్స్ ఫార్మర్ కాపర్ కాయిల్స్ ఉన్నాయి. వాళ్ళను విచారించగా మెదక్జిల్లా కేంద్రంలోని నర్సి ఖేడ్ డబుల్ బెడ్ రూం ప్రాంతానికి చెందిన వనం సాయిలు, జగన్నాధం సారయ్య అలియాస్ శ్రీనివాస్, మెదక్పట్టణంలోని ఫతేనగర్ కు చెందిన ధన శ్రీ కిరణ్, మెదక్ జిల్లా నారాయణఖేడ్ శాంతినగర్కు చెందిన దాసరి పోచయ్య ,బోధన్ పట్టణంలోని హన్మంత్ ఖేడి కి చెందిన వనం పోశెట్టి లుముఠాగా ఏర్పడి గత రెండు సంవత్సరాల కాలంలో మొత్తం(64) ట్రాన్స్ ఫార్మర్లు డ్యామేజ్ చేసి వాటి కాపర్ కాయిల్ లను దొంగతనంచేసినారు. అందులో నిజామాబాద్ జిల్లా లో రెంజల్ , బోధన్ రూరల్ , బోధన్ టౌన్ , వర్ని, కోటగిరి , నిజామాబాద్ రూరల్ , మోపాల్ , డిచ్ పల్లి , జక్రాన్ పల్లి , ఇందల్వాయి ఏరియాలలో మొత్తం 38 ట్రాన్స్ఫర్మర్ కాపర్కాయిల్స్ దొంగతనాలు చేశారు. కామారెడ్డి జిల్లా లో కామారెడ్డి, బాన్సువాడ, పిట్లం , మద్నూర్ , భిక్నూర్ , యెల్లారెడ్డి , నాగిరెడ్డిపేట , పెద్ద కొడపగల్ ఏరియాలలో మొత్తం 20ట్రాన్స్ఫర్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు, మెదక్ జిల్లా లో మెదక్ రూరల్, చేగుంట మరియు వెల్దుర్తి ఏరియాలలో మొత్తం 04 ట్రాన్స్ఫర్మర్కాపర్ కాయిల్స్ దొంగతనాలు చేశారు. సిద్దిపేట జిల్లా లో అక్కన్నపేట ఏరియా మొత్తం2 ట్రాన్స్ఫార్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు చేసినారు. దొంగతనం చేసిన కాపర్ కాయిల్లను స్క్రాప్ వ్యాపారులు బోధన్ రాకాసి పేట కు చెందిన సయ్యద్అక్బర్ హుస్సేన్, నిజామాబాద్ గూపన్ పల్లికి చెందిన షేక్ మహబూబ్, మెద్చల్ జిల్లాకలకాల గ్రామానికి చెందిన మాలప్ప మాస్టర్, మెద్చల్ జిల్లా అత్వేల్లికి చెందినతాయప్ప దంగల్ లకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. అందులో సయ్యద్ అక్బర్ హుస్సేన్, షేక్ మహబూబ్ లనుపట్టుకోగా, మాలప్ప మాస్టర్, తాయప్ప దంగల్ లు పరారీలో ఉన్నారని తెలిపారు. వారి వద్దనుంచి 80 కిలోల రాగి తీగలు, మూడు బైకులు, 4 మొబైల్ ఫోన్ లను స్వాధీనంచేసుకున్నారు.ఈ కేసును చేదించడంలో బోదన్ ఎసీపీ పి . శ్రీనివాస్ , సిసిఎస్ ఎసిపి మస్తాన్ అలీ, నిజామాబాద్ సీసీఎస్ సీఐ సాయినాథ్, ఎస్ ఐ లు చంద్రమోహన్ (రెంజల్) , మచ్చేందర్ రెడ్డి (బోధన్ రూరల్ ) విట్టల్ ( సీసీస్ ఎస్ఐ) సిబ్బందిని అభినందించారు. వారికి రివార్డుఇస్తామని తెలిపారు.

